**Publication :** Andhara Prabha **Region :** Hyderabad

**Date :** Feb 10, 2011

# పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయాలి

అనుష్టుప్ నాయక్

హైదరాబాద్, (ఆంధ్రప్రభ ప్రతినిధి) ఫిబ్రవరి 9 : పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు తల్లిదండ్రులదే ప్రధాన బాధ్యత అని ఐ డిస్కవరీ ఎడ్యుకేషన్ పార్ట్‌నర్ అనుష్టుప్ నాయక్ అన్నారు. బుధవారం ఇక్కడ ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, పిల్లల బాగోగులతో పాటు వారు చదువుల్లో రాణించాలంటే వారి మనస్తత్వాన్ని తెలుసుకునే అవకాశం తల్లిదండ్రులకే ఉంటుందని తెలిపారు. అందువల్ల పిల్లలపట్ల ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. చదువులతో పాటు సమాజం పట్ల అవగాహన పెంపొందించటం అందరి బాధ్యత అని అన్నారు. తమ సంస్థ ద్వారా విద్యార్థుల్లో ప్రతిభాపాటవాలు పెంచేందుకు తమ సంస్థ ఎక్సీడ్ ద్వారా నగరంలోని 100 పాఠశాలల్లో శిక్షణా తరగతులను నిర్వహిస్తోందని చెప్పారు. ఈ నెల 13న నగరంలోని నెక్లెస్ రోడ్‌లో కూడా వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు 400 మంది తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్నామని, ఆహ్వానం లేని వారు కూడా రావచ్చన్నారు. ఈ సదస్సుకు విద్యారంగ నిపుణులు, సైకాలజిస్టులు హాజరవుతారని తెలిపారు. అలాగే ఐ డిస్కవరీ వ్యవస్థాపక ఎండి ఆశిష్ రాజ్‌పాల్, సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ సవితాడేట్ మీనన్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. విలేఖరుల సమావేశంలో ఎక్సీడ్ ఉద్యోగిని శ్రావణి కూడా మాట్లాడారు.